

హోలీలో హద్దులు మీరొద్దు : ఎస్పీ

ప్రజాశక్తి -తిరుపతి సిటి

హోలీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు ముందుగా జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక పోలీస్ కార్యాలయంలో గురువారం అయిన విలేకరులతో మాట్లాడుతూ హోలీ పండుగ సందర్భంగా ఆనందంతో యువత హద్దులు మీరి ప్రవర్తించవద్దని హితవు పలికారు. మతసామరస్యానికి ప్రతీకగా హోలీ పండుగ జరుపుకోవాలని సూచించారు. ఇతరుల మనోభావాలకు ఇబ్బంది పెట్టేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యువత ఆదర్శంగా ఉండాలన్నారు.



టిటిడి సివిఎస్ఒగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పి వి.హర్షవర్ధన్‌రాజు

సమయం ఆదా పేరుతో..

వేతనానికి 'వాత'



- ఓసీడీ డ్రైవర్ల వేతనంలో రూ.400 కోత
- శ్రీకాళహస్తి ఆర్టీసీ నిర్వాకం


ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఆర్టీసీ ప్రయాణం 'సురక్షితం..శుభప్రదం.. సుఖవంతం' అన్నది అన్ని బస్సులపై కనిపించే నినాదం. ఆ నినాదానికి తగ్గట్లుగానే ఎక్కువమంది ప్రజలు సుదూర ప్రయాణాల కోసం ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తున్నారు. అయితే దశాబ్ద కాలంగా ఆర్టీసీ శాఖలో ఖాళీగా ఉన్న రెగ్యులర్ డ్రైవర్, కండక్టర్ పోస్టులకు నోటిఫికేషన్లు జారీ చేయకపోవడంతో తీవ్రమైన సిబ్బంది కొరత ఉంది. మరీ ముఖ్యంగా వన్ మ్యాన్ సర్వీసులకు తెర తీయడంతో డ్రైవర్ల కొరత మరింత తీవ్రతరమైన పరిస్థితి. ఈ నేపథ్యంలోనే పాలక ప్రభుత్వాలు ఆర్టీసీ శాఖలో డ్రైవర్ల కొరతను ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్ల పేరిట భర్తీ చేసింది. అయితే వారి శ్రమకు తగ్గ రోజువారీ వేతనాన్ని ఇవ్వకపోవడంతో పెద్ద సంఖ్యలో ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లు విధులకు గైర్హాజరవుతున్నారు. ఫలితంగా కొత్తగా వచ్చే ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లకు శిక్షణ ఇచ్చేందుకు ఆర్టీసీకి తడిచి మోపెడవుతున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో ఆర్టీసీకి ఆదాయాన్ని చేకూర్చడంలో భాగంగా శ్రీకాళహస్తి ఆర్టీసీ అధికారులు కొత్త ఎత్తుగడను తెరపైకి తెచ్చారు. రోడ్డు బాగుపడిందని... 10 నిమిషాల సమయం ఆదా అయిందనీ.. వారికిచ్చే రోజు వారి వేతనంలో(రూ. 1600) రూ.400 కోత పెట్టింది. దీంతో ఇది అన్యాయం అంటూ ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లు లబోదిబోమంటున్నారు.

20 గంటలకు రూ.1600 తక్కువే

శ్రీకాళహస్తి ఆర్టిసి డిపో పరిధిలో 2019 నుంచి ఆల్ కాల్ డ్యూటీ డ్రైవర్ల కింద సుమారు 200 మంది నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరంతా నెల్లూరులోని కాకటూరులో శిక్షణ పొందారు. అయితే ఆర్టీసీ శాఖ ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్ల పట్ల అనుసరిస్తున్న విధానాలు నచ్చక సుమారు 150 మందికి పైగా ఇంటి ముఖం పట్టారు. కేవలం 40 మంది మాత్రమే ప్రస్తుతం ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు. వీరంతా శ్రీకాళహస్తి నుంచి తిరుపతికి, తిరుపతి నుంచి శ్రీకాళహస్తికి బస్సులను నడుపుతున్నారు. సాధారణంగా శ్రీకాళహస్తి నుంచి తిరుపతికి వెళ్లేందుకు గతంలో జాతీయ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న దష్ట్యా ఎక్స్ప్రెస్/ నాన్ స్టాప్ లకు గంట నుంచి గంటా 15 నిముషాలు పట్టేది. పల్లె వెలుగు బస్సులకైతే గంటా 30 నిముషాలు పట్టేది. పల్లె వెలుగు బస్సులు నడిపే ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లు 5 ట్రిప్పులు, ఎక్స్ ప్రెస్/నాన్ స్టాప్ బస్సులు నడిపే వారు 6 ట్రిప్పులు నడపాలన్న నిబంధన ఉంది. రాష్ట్ర ఆర్టీసీ శాఖ ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లకు గంటకు రూ.100 రోజు వారీ వేతనం చెల్లించాలని అదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో నాన్ స్టాప్ బస్సులు నడిపే ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లు తమకిచ్చిన ఆరు ట్రిప్పులను పూర్తి చేసుకోవాలంటే సుమారు 18 గంటల సమయం పడుతుంది. పల్లె వెలుగు డ్రైవర్లకు 12 గంటలు పడుతుంది. ఈ క్రమంలో నాన్ స్టాపు బస్సులను నడుపుతున్న ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లకు జాతీయ రహదారి పనులు జరుగుతున్న నేపథ్యంలో ఒక్కో ట్రిప్పు తిరగడానికి సమయం అదనంగా అవుతుండడంతో 2019 నుంచి రోజు వారీ వేతనాన్ని రూ.1600కు పెంచారు. అయితే మార్చి 11వ తేదీ నుంచి వారి వేతనాన్ని రూ.1200కు తగ్గిస్తున్నట్లు శ్రీకాళహస్తి ఆర్టీసీ యాజమాన్యం నుంచి ఆదేశాలు జారీ కావడంతో ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆర్టీసీ యాజమాన్యం తమని ట్రిప్పులు, ఆ ట్రిప్పుకు పట్టే సమయాన్ని బట్టి వేతనాన్ని నిర్ణయిస్తున్నారనీ, కానీ వాస్తవ పరిస్థితుల్లోకి పోతే ఒక ట్రిప్పు పూర్తి చేసుకోవడానికి సుమారు మూడు గంటల సమయం పడుతుందని ఆల్ కాల్ డ్యూటీ డ్రైవర్లు చెబుతున్న మాట. ఈ లెక్కన తాము ఆరు ట్రిప్పులను పూర్తి చేయడానికి సుమారు 18 గంటల నుంచి 20 గంటల సమయాన్ని తీసుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ జాతీయ రహదారి పనులు పూర్తయ్యాయనీ, శ్రీకాళహస్తి నుంచి తిరుపతికి వెళ్లే సమయం 50 నిముషాలేనని లెక్క గట్టి తమకు రూ.1200 ఇస్తే చాలని వేతనంలో కోత పెట్టడం దుర్మార్గమైన చర్యని డ్రైవర్లు మండిపడుతున్నారు. తమకు న్యాయం చేయాలని ప్రాధేయ పడుతున్నారు.

మార్గం సుగమమైందని: మునిచంద్రయ్య, డిపో మేనేజర్, శ్రీకాళహస్తి ఆర్టిసి



గతంలో జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్న దష్ట్యా నాన్ స్టాప్ బస్సులను నడిపే ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లకు రోజువారీ వేతనం రూ. 1600 ఇస్తున్న మాట వాస్తవమే. కానీ ప్రస్తుతం రోడ్డు పనులు పూర్తయ్యాయి. కేవలం 50 నిమిషాల్లోనే తిరుపతికి చేరుకుంటున్నారు. ఆరు పూర్తి ట్రిప్పులు తిరగడానికి వారికి 10 గంటల సమయమే పడుతుంది. కానీ వారికి మేము 200 అదనంగానే ఇస్తున్నాము. ఆల్ కాల్ డ్యూటీ డ్రైవర్ల డిమాండులో న్యాయం లేదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నడుచుకుంటున్నాం.

ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్ల నిరసన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి



ఉన్నఫలంగా తమ రోజువారీ వేతనాన్ని రూ. 1200కు కుదించడంతో శ్రీకాళహస్తి ఆర్టీసీలో పనిచేస్తున్న ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లు గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదుట నిరసనకు దిగారు. తమకిస్తున్న రూ.1600 కు బదులు రూ. 1200 ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. రోజువారీ వేతనాన్ని యధావిధిగా కొనసాగించకపోతే విధులకు హాజరుకాబోమని హెచ్చరించారు. శ్రీకాళహస్తి నుంచి తిరుపతికి 10 నిమిషాల సమయం ఆదా అయిందేమో కానీ, మా పని గంటలు మాత్రం యధావిధిగా ఉన్నాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పనులు పూర్తయ్యాయనీ, తిరుపతికి వెళ్లే సమయం తగ్గిందనీ, తమ రోజువారి వేతనంలో కోత పెట్టొద్దంటూ విజ్ఞప్తి చేశారు. అనంతరం నిధులనుంచి వాక్ అవుట్ చేశారు.

ఆన్‌లైన్ క్యాసినో జూదం వ్యసనమై..

యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ అరెస్టు

తనఖా పెట్టిన నగలు రూ.2.80 కోట్లు లూటీ

ప్రజాశక్తి - నాగలాపురం, సత్యవేడు



ఖాతాదారుల బంగారు నగలను తనఖా పెట్టి 2 కోట్ల 80 లక్షలు లూటీ చేసిన ఘటనలో యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్‌ను అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి. నిందితుడు ఆరవ సూర్యతేజను బుధవారం సత్యవేడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మురళీ ఆధ్వర్యంలో అరెస్టు చేసి, గురువారం కోర్టులో హాజరుపరిచారు. సిఐ మురళి ఆధ్వర్యంలో నిందితున్ని మీడియా ముందు ప్రవేశపెట్టారు. వివరాలిలా ఉన్నాయి.

నాగలాపురం యూనియన్ బ్యాంకులో బంగారు నగల తాకట్టు రుణాల దుర్వినియోగంపై సంబంధిత డిప్యూటీ రీజనల్ మేనేజర్ బ్రహ్మయ్య పోలీసు స్టేషన్లో గత నెల 21న ఫిర్యాదు చేశారు. బ్యాంకు వార్షిక తనిఖీల్లో భాగంగా గతనెల 10వ తేదీ విషయం వెలుగులోకి వచ్చినట్లు చెప్పారు. ఆరవ సూర్యతేజ ఆరోజు బ్యాంకు గైర్హాజర్ కావడంతో ఆడిటర్ ఫోన్‌లో సంప్రదించగా బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారు నగలను దొంగిలించినట్లు నేరం అంగీకరించాడు. దీంతో అతనిపై కేసు నమోదయ్యింది. యూనియన్ బ్యాంకులో 3,496మంది ప్రజలకు సంబంధించి నగలు తాకట్టు పెట్టి 47.67 కోట్లు రుణం పొందారు. బ్యాంకులో నగల తనఖా, భద్రపరిచే ఐరన్ సేఫ్‌లకు కస్టోడియన్ మేనేజర్‌గా పనిచేస్తున్న తిరైవరాజ్, అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఆరవ సూర్యతేజ బాధ్యత. అయితే బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తున్న తిరైవరాజ్ బాధ్యతను విస్మరించి నిర్లక్ష్యం వహించడం వల్ల, అసిస్టెంట్ మేనేజర్ 30 మంది బంగారు నగలను (2634 గ్రాములు) బ్యాంకు నుంచి దొంగతనంగా బయటకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలోనే పుత్తూరు ముత్తూట్, ఐఐఎఫ్ఎల్, మన్నారు వంటి ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకు ఆఫ్ బరోడా, ఊతుకోట మహారాజ వంటి బ్యాంకులు, ప్రేమలత, విఘ్నేష్, సుమన్ వంటి కుదవ దుకాణాల్లో నగలను తాకట్టు పెట్టి కోటి 35 లక్షల రూపాయలు రుణం తీసుకున్నట్లు వివరించారు. ఇదేగాక 11 మంది పూర్లపైన బంగారు నగలను యూనియన్ బ్యాంకులోనే పదేపదే మార్చి తాకట్టు పెట్టి దాదాపు కోటి 30 లక్షలు అసిస్టెంట్ మేనేజర్ కొట్టేశారు. ఈ మొత్తం 2 కోట్ల 80 లక్షల రూపాయలు ఆన్‌లైన్ క్యాసినో జూదంలో పోగొట్టుకున్నట్లు విచారణలో తెలియవచ్చింది. దీనిపైనా సైబర్ నిపుణులతో లోతైన విచారణ చేస్తున్నామన్నారు. బంగారు నగల తాకట్టుకు సంబంధించిన రశీదులను స్వాధీనం చేసుకున్నారు. గూడూరుకు చెందిన అసిస్టెంట్ మేనేజర్ ఆరవ సూర్యతేజ 2023, మే నెలలో బెంగుళూరు నుంచి నాగలాపురానికి బదిలీపై వచ్చారు. అలాగే తమిళనాడు సేలంకు చెందిన బ్యాంకు మేనేజర్ తిరైవరాజ్ పాత్రపైనా విచారణ జరుపుతున్నామన్నారు. ఆన్‌లైన్ ఆటలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు మేనేజర్లే ఇందులో చిక్కుకుని కేసు నమోదైన విషయాన్ని ప్రస్తావించారు. ఆరవ సూర్యతేజను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. నాగలాపురం ఎస్ఐ సునీల్ ఉన్నారు.



సిరిపురం యానాది కాలనీలో...

ఉచిత విద్యుత్ ఇవ్వాలి

ప్రజాశక్తి – తిరుపతి టౌన్

సిరిపురం యానాది కాలనీలో నివాసం ఉంటున్న గృహాలకు పట్టాలు ఇచ్చి, ఇళ్ల నిర్మాణానికి లోన్లు మంజూరు చేయాలని సిపిఎం డిమాండ్‌చేసింది. వీరికి ఉచిత విద్యుత్ ఇవ్వాలని పేర్కొంది. ప్రజాచైతన్య యాత్ర ఆరో రోజు సిరిపురం యానాది కాలనీలో సిపిఎం బృందం పర్యటించింది. కరెంట్ ఛార్జీలు, తాగునీటి సమస్యను నేతల దృష్టికి స్థానికులు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు టి.సుబ్రమణ్యం, నగర కార్యదర్శి కె.వేణుగోపాల్ సరిపురం యానాది కాలనీలో ఇళ్లన్నీ వర్షం వస్తే ఉండటానికి వీలు కాదని, పిల్లలు 30 మంది ఉన్నారని, వారికి మినీ అంగన్‌వాడీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. డ్రైనేజీ కాల్వపై మూత వేస్తే దోమలు రాకుండా ఉంటాయన్నారు. నాయకులు చిన్నా, ఎం.జయంతి, ఆర్.మల్లికార్జునరావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సుందరమైన ప్రాంతంగా మామండూరు : కలెక్టర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)



శేషాచలం అటవీ పరిధి శ్యామల వ్యాలీలోని మామండూరు అటవీ ప్రాంతాన్ని పర్యాటకంగా, సుందరమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం జిల్లాస్థాయి అటవీ, వన్యప్రాణి సంరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అటవీశాఖ అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొని మామండూరు అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శేషాచలం బయోస్ఫియర్ రిజర్వులోని శ్యామల వ్యాలీలోని మామండూరు కమ్యూనిటీ బేసిడ్ టూరిజంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మామండూరు అటవీ ప్రాంతంలో 100 సంవత్సరాల క్రితమే అటవీ శాఖ భవనాలు ఉన్నాయని, దట్టమైన ఈ అడవులలో సుమారు 80కి పైగా చిరుతపులులు, ఏనుగుల విహారం, 40 పక్షి జాతులు ఇక్కడ అరుదైన పక్షి జాతులు ఉన్నాయన్నారు. సుమారు నెలకు 6, 7 వేల మంది పర్యాటకులు ఈ పర్యాటక ప్రాంతాన్ని సందర్శించడం జరుగుతోందన్నారు. ఈ పర్యాటక ప్రాంతాన్ని సందర్శించడానికి సందర్శకుల కోసం సఫారీ ఏర్పాట్లు అటవీ శాఖ అధికారులు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్నారన్నారు. ఈ పర్యాటక పాంత్రాన్ని మరింత అభివద్ధి చేసి కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం మోడ్ లో సమద్ధి పర్యాటకాన్ని అభివద్ధి చేసి ఇంకా ఎక్కువమంది పర్యాటకులను ఆకర్షించే లాగా సఫారీ, వాచ్ టవర్, సరస్సులు చాలా అద్భుతంగా వీక్షించేలా తగిన ఏర్పాట్లు చేయనున్నామన్నారు. ఈ ప్రాంతంలో సహజ సిద్ధమైన సెలయేరు ఉందని, ఈ ప్రాంతాన్ని సందర్శించే వారు ప్లాస్టిక్ వినియోగించకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఆహ్లాదకరంగా ఈ వాతావరణాన్ని ఆస్వాదించేందుకు అన్ని రకాల ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం, అటవీశాఖ చేయడానికి ప్రణాళికలు చేయనున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్, సిసిఎఫ్ సెల్వం, స్టేట్ సిల్వికల్చరిస్ట్ నరేందిరన్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డీఎఫ్ఓ శ్రీనివాసులు, తిరుపతి, సూళ్లూరుపేట ఆర్డీవోలు రామ్మోహన్, కిరణ్మయి, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, రేణిగుంట డి.ఎస్.పి శ్రీనివాసరావు, రేణిగుంట తాహశీల్దార్ సురేష్ బాబు, ఎస్వీఎన్పి ఎఫ్ఆర్వో సుదర్శన్ రెడ్డి, శ్రీకాళహస్తి, పుత్తూరు అటవీ శాఖ ఎఫ్ఆర్వోలు, అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగం ఆర్టికల్ 13లో అందరికీ సమాన హక్కులు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

'రాజ్యాంగంలోనే ఆర్టికల్ 13 అందరికీ సమాన హక్కులు కల్పించిందని, చట్టం ముందు అందరూ సమానులేనని, లింగబేధం లేకుండా మహిళలు స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవించే హక్కును రాజ్యాంగం ప్రసాదించినప్పటికీ అవగాహన లేకుండా చాలా మంది హక్కులను అనుభవించలేకపోతున్నారని' సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ ఎస్‌విఎన్ భట్టి చెప్పారు. స్విమ్స్‌లో గురువారం శ్రీ పద్మావతి ఆడిటోరియంలో 'చట్టం...మహిళా సాధికారిత' అంశంపై అతిథి ఉపన్యాసం జరిగింది.ఉపకులపతి ఆర్‌వి కుమార్, రిజిస్ట్రార్ అపర్ణ, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, డీన్ అల్లాడిమోహన్, సుప్రీం న్యాయమూర్తి ఎస్‌విఎన్ భట్టి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆర్‌వి కుమార్ మాట్లాడుతూ జస్టిస్ భట్టి అన్నమయ్య జిల్లావాస్తవ్యులని, టిటిడి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌గా పనిచేశారన్నారు. జస్టిస్ భట్టి మాట్లాడుతూ సాధికారత ఎగుమతి దిగుమతి చేసుకునే సరుకు కాదని, మహిళలు తమకు తాముగా సాధించుకోవాలన్నారు.

తూతూ మంత్రంగా విద్యుత్ హెచ్‌ఆర్ కమిటీ

ప్రజాశక్తి - తిరుపతి సిటి

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగులు ఎప్పటినుంచో ఎదురు చూస్తున్నటువంటి హెచ్‌ఆర్ కమిటీ సమావేశం తూతూమంత్రంగా జరిగిందని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శివశంకర్, లక్ష్మం రాజు పేర్కొన్నారు. అటు కార్మికులకు, ఇటు ఉద్యోగులకు ఎవరికీ ఒక్క సమస్య కూడా పరిష్కరించే రీతిలో హెచ్‌ఆర్ కమిటీ సమావేశం జరగలేదన్నారు. కాంట్రాక్టు కార్మికుల అరియర్స్ అమౌంట్‌పైనా నిర్దిష్టమైన పరిష్కారం లేదన్నారు. రాబోయే కాలంలో ఉద్యమాలు చేయక తప్పదన్నారు. పోరాటాలతోనే అరియర్స్ సాధించుకుంటామన్నారు.

'తిరుపతి ఇంటర్ మోడల్ బస్‌స్టేషన్'కు..

'పి4' డిజైన్ పూర్తి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో



పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్ పద్ధతిన తిరుపతి ఇంటర్ మోడల్ బస్‌స్టేషన్ (ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్టు టెర్మినల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) రూపుదిద్దుకోనుంది. కేంద్రం, రాష్ట్ర నిధులతో పాటు ప్రజల భాగస్వామ్యంతో యుద్ధప్రాతిపదికన నిర్మించేందుకు డిజైన్ పూర్తయ్యింది. ఈ మేరకు తిరుపతి ఇంటర్ మోడల్ బస్‌స్టేషన్ నిర్మాణంపై పార్లమెంట్‌లోనూ ఎంపి గురుమూర్తి ప్రస్తావన చేశారు. త్వరలోనే నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజిమెంట్ లిమిటెడ్‌కు ఈ పనులను అప్పగించనున్నారు.

తిరుపతి సెంట్రల్ బస్‌స్టేషన్‌లో ప్రయాణికుల తాకిడి ఎక్కువ. తిరుమల ప్రాధాన్యత రీత్యా తిరుపతి బస్టాండ్‌కు ఈ ప్రాధాన్యత సంతరించుకుంది. 15 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ బస్‌స్టేషన్‌కు రోజుకు వివిధ ప్రాంతాల నుంచి ఎపిఎస్ ఆర్టీసీ బస్సులతో పాటు తెలంగాణా, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి బస్సులు వేలాదిగా వచ్చి వెళుతుంటాయి. రోజుకు 50-60వేల మంది యాత్రికులు ఈ బస్సుల్లోనే ప్రయాణిస్తుంటారు. మిగతా బస్‌స్టేషన్ల కంటే అత్యంత ఆదాయం కలిగిన బస్‌స్టేషన్ తిరుపతే. సిటీ విస్తరిస్తున్న నేపథ్యంలో తిరుపతి శివారులో నిర్మించాలనే ఆలోచన ఉండేది. అగ్రహారం సర్కిల్ సమీపంలోని 200 ఎకరాలు ఉన్న ప్రాంతంలో 12 అంతస్తులతో అంతరాష్ట్ర బస్సులు నిలిచే విధంగా బస్‌స్టేషన్ నిర్మించాలని తొలుత అనుకున్నారు. ప్రస్తుతం ఉన్న స్థలంలోనే ఇంటర్ మోడల్ బస్‌స్టేషన్ నిర్మిస్తే సరిపోతుందని ప్లాన్ మార్చారు. ఈ మేరకు 18 అంతస్తులను అత్యాధునిక హంగులతో మోడల్ బస్‌స్టేషన్ నిర్మించాలని, అందుకు సంబంధించిన నిధులు కేంద్రం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదించింది. జాతీయ రహదారుల మంత్రి నితిన్‌గడ్కరీ తిరుమలకు వచ్చినపుడు ఈ బస్‌స్టేషన్ అధునాతన హంగుల డిజైన్‌ను పూర్తిగా వివరించారు. కేంద్రం కూడా రాష్ట్రంలో ప్రాధాన్యత ఉన్న బస్‌స్టేషన్ నిర్మించేందుకు కేంద్రం సాయం చేస్తుందని ఈ మేరకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో కేంద్రం నిధులూ రానున్నాయి. కేంద్ర నిధులతో పాటు, రాష్ట్రం, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో మోడల్ బస్‌స్టేషన్‌గా తీర్చిదిద్దనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి బేస్‌మాస్టర్ ప్లాన్ కూడా కేంద్రం సిద్ధం చేసింది. ముఖ్యంగా ప్రయాణికుల రవాణా సౌకర్యం, భద్రత, వేగవంతమైన రాకపోకలకు అనుగుణంగా మార్గదర్శకాలను ఖరారు చేశారు.

ఏకలవ్య ఎరుకుల సంక్షేమ సంఘం

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- వెంకటగిరి టౌన్

మండలంలో ఏకలవ్య ఎరుకుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏర్పాటయ్యింది. గౌరవాధ్యక్షులుగా వి.చెంగయ్య, అధ్యక్షులుగా ఎం.వెంకటమ్మ, కార్యదర్శిగా చిరంజీవి, కోశాధికారిగా మురుగయ్య, ఉపాధ్యక్షులుగా కవిత, రోజా, సహాయ కార్యదర్శిగా విజయ్, సుమతి ఎన్నికయ్యారు. గురువారం ఉదయం వెంకటగిరి టౌన్ సిఐటియు కార్యాలయం వద్ద వెంకటగిరి మండల ఎరుకుల సంక్షేమ సంఘం జనరల్ బాడీ సమావేశం వెంకటమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు హరినాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, గిరిజన తెగలవారి అభివద్ధి కోసం ప్రభుత్వం కషి చేయాలని అన్నారు. గిరిజనులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. చేతి వత్తులు అయినటువంటి బుట్టలు అల్లడం, తదితర వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న గురుకుల తెగల వారి ఆదుకోవాలని అన్నారు. సోది చెప్పడం, ఎరుకల భాష సంరక్షణ కొరకు కషి చేయాలని కోరారు. బాతులు పెంపకం, ఉప్పు వ్యాపారం, ముగ్గు పిండి, పప్పు దినుసులు వ్యాపారాలు చేసుకుని జీవనోపాధి సాగించేందుకు సబ్సిడీ లోన్ల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. అనంతరం సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వడ్డీపల్లి. చెంగయ్య మాట్లాడుతూ ఎరుకుల సామాజిక వర్గం వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని పక్కా ఇల్లు నిర్మించాలని అన్నారు.



'ఆస్తి' పన్నుల వసూళ్లు...

అంతంతమాత్రమే..!

ఖాళీస్థలాలపైనా కొరడా

గత ఏడాదితో పోలిస్తే మెరుగుదల

పాత బకాయిలపై టిటిడికి వినతి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్


'వసూళ్లు చేస్తేనే.. అభివృద్ధి' అన్నట్లుగా తిరుపతి కార్పొరేషన్ ఖజానా ఉంది.. కొత్త పనులు చేయడానికి చిల్లిగవ్వ లేకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కార్పొరేషన్‌కు ప్రత్యేక నిధులు ఇవ్వకపోవడం వల్ల ఆస్తిపన్నులు వసూలు చేస్తేనే అభివృద్ధి అన్నట్లుగా ఉంది.. ఇది ఒక్క తిరుపతి కార్పొరేషన్‌కే పరిమితం కాలేదు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లోనూ ఇదే పరిస్థితి. తిరుపతి కార్పొరేషన్‌లో ఆస్తిపన్నుల వసూళ్లపై కమిషనర్ కొరడా ఝుళిపించినా ఈ ఏడాది వసూలయ్యింది రూ.65 కోట్లు మాత్రమే. కేవలం 39శాతాన్నే అధిగమించారు. రాయలసీమ జిల్లాల్లోని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పన్నుల వసూళ్లలో నంబర్ వన్ స్థానంలో ఉండటం గమనార్హం. గత ఏడాది డిసెంబర్ నుంచి ఇప్పటివరకూ 'రెడ్' నోటీసులు ఇవ్వడం ద్వారా దాదాపు రూ.20 కోట్లు తిరుపతి కార్పొరేషన్ పరిధిలో వసూలు చేయడం గమనార్హం.

గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు రూ.100 కోట్లను కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి ఉంది. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఏ పని చేయాలన్నా ఖజానా ఖాళీగా ఉండడంతో ఆస్తి, నీటిపన్నులు, యుడిఎస్, వాణిజ్య పన్నులపై సిబ్బంది కొరఢా ఝుళిపించారు. మున్సిపల్ రెవెన్యూ విభాగంతో పాటు ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్‌తో పాటు సచివాలయ సిబ్బంది పన్నుల వసూళ్లలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా ఖాళీ స్థలాలపై ప్రత్యేక దృష్టి సారించారు. కొత్తగా లేట్లు ఉన్న ప్రాంతాలకూ నోటీసులు పంపి ఖాళీ స్థలాలకూ పన్నులు వసూలు చేయాలని నిర్ణయించారు. పన్నులు సకాలంలో చెల్లించని వారికి రెడ్‌నోటీసు జారీ చేశారు. అయినా స్పందించకపోతే వారికి 'కనెక్షన్లు' కట్ చేయాలని నిర్ణయించారు. అలాగే కోర్టు కేసుల్లో ఉన్న కొన్ని భవనాలకూ నోటీసులు జారీ చేశారు. ముఖ్యంగా టిటిడికి సంబంధించిన భవనాలకు రూ.30 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉంది. దీర్ఘకాలికంగా ఈ సమస్య కోర్టులో నడుస్తూనే ఉంది. వడ్డీతో కలిపితే వంద కోట్లపైనే టిటిడి కార్పొరేషన్‌కు చెల్లించాల్సి ఉంటుంది. అయితే దీర్ఘకాలికంగా టిటిడి నిధులను వెచ్చించి తిరుపతిని అభివృద్ధి చేస్తున్నామని, సేవా కార్యక్రమాల్లో ఉన్న టిటిడి భవనాలకు పన్ను మినహాయింపు ఇవ్వాలన్నది టిటిడి వాదన. ఇటీవల కాలంలో టిటిడి భవనాలకూ కార్పొరేషన్ అధికారులు ఆస్తిపన్నులు వసూలు చేస్తున్నారు. అయితే కోర్టులో పెండింగ్ ఉన్న బకాయిలు చెల్లించాలని కార్పొరేషన్ అధికారులు టిటిడికి విజ్ఞప్తి చేస్తున్నారు. శ్రీనివాసం, విష్ణునివాసం, మాధవం సంబంధించిన పన్నులను కార్పొరేషన్‌కు టిటిడి చెల్లించడం లేదు. కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్ భవనాల నుంచి దాదాపు రూ.85 కోట్ల రూపాయలు రావాల్సి ఉంది. ప్రభుత్వ కార్యాలయాల నుంచి కొంత ఆలస్యంగానే వసూలు అవుతుంది.

జిల్లాలో సూళ్లూరుపేట, నాయుడుపేట, గూడూరు, పుత్తూరు, వెంకటగిరి మున్సిపాలిటీల్లో పన్నుల వసూళ్లు శాతం పరిశీలిస్తే శ్రీకాళహస్తిలో తగ్గిందనే చెప్పాలి. గత ఏడాది మార్చి 10 వరకూ 6.38 కోట్లు వసూళ్లు కాగా, ఈ ఏడాది 5.26 మాత్రమే వసూలు అయ్యింది. మిగిలిన అన్నిచోట్ల మెరుగుదల ఉందనే చెప్పవచ్చు. ఈ నెలాఖరులోపు 90-95శాతం వసూలు చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఏప్రిల్‌నుంచి వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.

గత ఏడాది, ఈ ఏడాది మార్చి 10 వరకు వసూళ్లయిన తీరు

కార్పొరేషన్/మున్సిపాలిటీ	చెల్లించాల్సింది	వసూలయ్యింది	గత ఏడాది
1. తిరుపతి కార్పొరేషన్	రూ.165.57 కోట్లు	రూ.65.83 కోట్లు	రూ. 52.71కోట్లు
2. శ్రీకాళహస్తి	రూ.15.36 కోట్లు	రూ.5.26 కోట్లు	రూ.6.38 కోట్లు
3. సూళ్లూరుపేట	రూ.9.26 కోట్లు	రూ.4.22 కోట్లు	రూ.3.48 కోట్లు
4. నాయుడుపేట	రూ.6.66 కోట్లు	రూ.3.88 కోట్లు	రూ.3.28 కోట్లు
5. గూడూరు	రూ.31.49 కోట్లు	రూ.3.56 కోట్లు	రూ.3.25 కోట్లు
6. పుత్తూరు	రూ.4.95 కోట్లు	రూ.3 కోట్లు	రూ.2.33 కోట్లు
7. వెంకటగిరి	రూ.4.45 కోట్లు	రూ.2.21 కోట్లు	రూ.1.91 కోట్లు



ఘనంగా ఎస్వీహెచ్ఆర్ కళాశాల వార్షికోత్సవం



ప్రజాశక్తి -తిరుపతి సిటీ : ఎస్‌వీహెచ్‌ఆర్ పీజీ అండ్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మహతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి ప్రముఖ సినీ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్, ఇస్రోకు చెందిన రూపేష్ ప్రభు హాజరయ్యారు. ఈ సందర్భంగా వందేమాతరం శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, చదువు పూర్తి అయిన వెంటనే ప్లేస్మెంట్ కల్పించడం అభినందనీయమన్నారు. రూపేష్ ప్రభు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తాను ఎవరితో స్నేహం చేస్తున్నానో గుర్తుపెట్టుకోవాలని, స్నేహం అనేది మనుషుల జీవితాన్ని మారుస్తుందన్నారు. ఆ కళాశాల చైర్మన్ డీవీఎస్ చక్రవర్తి రెడ్డి మాట్లాడుతూ యువతకు మంచి భవిష్యత్ ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కళాశాల స్థాపించామన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం శ్రీనివాస్ బృందంచే ఏర్పాటు చేసిన సినీ గీతాలాపన విద్యార్థులను ఉర్రూతలూగించింది. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఉష పాల్గొన్నారు.

రేణిగుంట సబ్ రిజిస్ట్రార్‌గా ఆనంద్ రెడ్డి



ప్రజాశక్తి- రేణిగుంట: రేణిగుంట సబ్ రిజిస్ట్రార్‌గా ఆనంద్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. పలువురు లైసెన్స్ వెండర్స్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏక కాలంగా రేణిగుంట సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసి వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. దాంతో అప్పట్లో ఆయనను బదిలీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత మళ్లీ ఆనంద్ రెడ్డి రేణిగుంట సబ్ రిజిస్ట్రార్‌గా రావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అప్పట్లో సాధ్యం కాలేదు. ఎట్టకేలకు రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టారు. గతంలో వైసీపీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి అనుకూలంగా వ్యవహరించారు. రేణిగుంట మండల పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు, డీకేటి భూములు, ఇనాం, అటవీ భూములు, బంజరు భూములు ఉండడమే కాకుండా రేణిగుంట విమానాశ్రయం పరిధిలో భూముల విలువలు భారీగా పెరగడం రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ పనిచేయడానికి ఎంతో మంది పోటీ పడినప్పటికీ ఆనంద్ రెడ్డికే ఆ పోస్టు ఇవ్వడం గమనార్హం.

ఎన్‌బి హర్షవర్ధన్‌రెడ్డికి డాక్టరేట్



క్యాంపస్: జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ - ఇండియా అంతర్జాతీయ కమిషన్ చైర్మన్ ఎన్ బి హర్షవర్ధన్ రెడ్డికి ప్రఖ్యాత ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విఐటి) పిహెచ్ డి ప్రకటించింది. మేనేజ్‌మెంట్ విభాగంలో ప్రొఫెసర్ డి. అశోక్ మార్గదర్శకత్వంలో ఆయన 'ది ఎఫెక్ట్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూరియల్ ఓరియంటేషన్ అండ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్' – మోడరేటింగ్ రోల్ ఆఫ్ ట్రస్ట్ అండ్ కమిట్మెంట్ అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ పరిశోధన సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి, వ్యాపార వృద్ధులు, నూతన వ్యాపార మోడళ్ల ప్రభావం వంటి కీలక అంశాలను లోతుగా విశ్లేషించింది.

సెమిస్టర్ పరీక్ష ఫీజు కట్టించుకోవాలి : ఏఐఎస్ఎఫ్

ప్రజాశక్తి - క్యాంపస్ : టర్మ్ ఫీజులతో సంబంధం లేకుండా పీజీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్ష ఫీజులు కట్టించుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్వీయు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్‌కు ఆచార్య భాస్కర్ రెడ్డికి గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ రాక విద్యార్థులు అల్లాడిపోతుంటే, మరోపక్క పీజీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించాలంటే టర్మ్ ఫీజు కచ్చితంగా చెల్లించాలనే నిబంధన పెట్టడం ఎంతవరకు సమంజసం అని వాపోయారు. ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్ లు విడుదల చేయకపోతే విద్యార్థులు ఏం చేస్తారు అని వారు విమర్శించారు. సానుకూలంగా స్పందించిన వైస్ ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని టర్మ్ ఫీజుతో సంబంధం లేకుండా పరీక్ష ఫీజులు చెల్లించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శి రంజిత్ కుమార్, చిన్న పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలను చేపట్టాలి : పీడీ



నెత్తకుప్పంలో ప్రహరీ గోడ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న పిడి

ప్రజాశక్తి -రామచంద్రపురం: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని తిరుపతి డ్వామా పథక సంచాలకులు శ్రీనివాస్ ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలో రూ. 3కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణాలతో పాటు ఫారం పాండ్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల మస్టర్లు తనిఖీ చేసి, రోజుకు ఎంత మేరకు వేతనం అందుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. నెత్త కుప్పం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణంలో నాణ్యతను పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారు వెంకట్ ను ఆదేశించారు. ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని ఏపీవో హంస వేణిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో హంస వేణి, సాంకేతిక సహాయకులు సుదర్శన్, క్షేత్ర సహాయకులు పసపల పురుషోత్తం, గుత్తేదారు చండిగ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

వినాయకసాగర్ వాకర్స్‌కు మజ్జిగ పంపిణీ



ప్రజాశక్తి -తిరుపతి టౌన్: రోజు రోజుకూ ముదురుతున్న ఎండలను దష్టిలో ఉంచుకొని తిరుపతి కరకంబాడి రోడ్డులో వినాయకసాగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాకర్స్ కు ఉచితంగా మజ్జిగ, మినరల్ వాటర్ పంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మజ్జిగ దాత, వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఆర్కాట్ కష్ణప్రసాద్ విచ్చేసారు. వారం రోజుల పాటు మజ్జిగ వారోత్సవాల పేరుతో నిర్వహిస్తామన్నారు. వినాయకసాగర్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు సుబ్రహ్మణ్యం రాజు, లాయర్ చంద్ర, సాయిబాబా రెడ్డి, రామసుబ్బా రెడ్డి పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండలం, కొండగుంట, జడ్పీ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్య సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చోళవరం గిరిబాబు, నాగరాజా రెడ్డి, స్వర్ణారాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ. లక్ష 30 వేల హర్యానా మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ / మంగళం: చిత్తూరు ఎన్ఫోర్స్మెంట్ విభాగం, తిరుపతి ఈఎస్ టాస్క్ ఫోర్స్, తిరుపతి అర్బన్ ఎక్సైజ్ సంయుక్తంగా, తిరుపతిలో లక్ష 30 వేల రూపాయలు విలువచేసే హర్యానా మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారని ఎక్సైజ్ శాఖ చిత్తూరు డిప్యూటీ కమిషనర్ విజయ శేఖర్ తెలిపారు. తిరుపతి ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు తిరుపతి చేపల మార్కెట్ ఎదురుగా హర్యానా రాష్ట్రానికి చెందిన గజేందర్ శర్మ ఒక ఇంటిని అద్దెకు తీసుకొని నివాసముంటున్నాడు. ఆయనొక్కడే మందుల ముసుగులో హర్యానా మద్యం వ్యాపారం జరుగుతుందన్న సమాచారం మేరకు, ఇంటిని సోదా చేసి లక్ష 30 వేల విలువ గల హర్యానా మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆయనతో కలిసి పనిచేస్తున్న తాతయ్యగుంటకు చెందిన బాబును అదుపులోకి తీసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో చిత్తూరు అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసాచారి, తిరుపతి జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి నాగమల్లేశ్వర రెడ్డి, తిరుపతి డివిజన్ అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వాసుదేవచౌదరి, ఈ దాడుల్లో తిరుపతి ఈ ఎస్ టాస్క్ ఫోర్స్, తిరుపతి అర్బన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు శ్యాంప్రసాద్, రామచంద్ర, ఎస్ ఐలు జయశంకర్, మహేశ్, స్వామినాథన్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రాజు, ధర్మయ్య, సిబ్బంది రూప్ కుమార్, అశోక్, డేవిడ్, మునిరెడ్డి, హరిప్రసాద్, రవి, కార్తీక్, పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. గురువారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కెమిస్ట్రీ, కామర్స్ పేపర్, సోషియాలజీ, ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్, ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలకు 32,187 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్ఐఓ వెల్లడించారు. ఈ పరీక్షకు జనరల్ 31,898 మంది, ఒకేషనల్లో 1,190 మంది మొత్తం 33,088 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా జనరల్లో 780, ఒకేషనల్లో 121 మంది, మొత్తం 901 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని వివరించారు.

రూ. 50 లక్షలు విలువైన ఎర్రచందనం స్వాధీనం

ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసిన టాస్క్ ఫోర్స్



స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలను పరిశీలన చేస్తున్న టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్

ప్రజాశక్తి-మంగళం, పుత్తూరు టౌన్ : కారులో అక్రమంగా తరలిస్తున్న సుమారు అరకోటి విలువగల 112 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసినట్టు టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. శేషాచలం అటవీ పరిధి పుత్తూరు సమీప అటవీ ప్రాంతంలో టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ కేఎస్ కె.లింగాధర్ బృందం స్థానిక అటవీశాఖకు చెందిన అధికారులు వడమాలపేట, నారాయణవనం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు కుమారస్వామి, నూర్ అబ్జలాల్‌ల సహకారంతో పుత్తూరు మీదుగా నారాయణవనం వరకు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేపట్టారన్నారు. బుధవారం తిరుమలకుప్పం ప్రధాన మార్గంలోని రామసముద్రం గ్రామం వద్ద వాహనాలను తనిఖీ నిర్వహిస్తుండగా, తనిఖీలను గమనించిన ఇద్దరు వ్యక్తులు వారు నడుపుతున్న వాహనం దిగి పారిపోడానికి ప్రయత్నించారన్నారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు వెంటనే అప్రమత్తమై వారిని వెంబడించి ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారన్నారు. కారులో పరిశీలించగా 112 ఎర్రచందనం దుంగలు ఉన్నాయన్నారు. ఈ ఘటనపై టాస్క్ ఫోర్సు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు.

భూ సమస్యల పరిష్కార దిశగా 'రీసర్వే'



జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: భూ సమస్యల పరిష్కార దిశగా రీసర్వే ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. భూ సర్వేలో జరిగిన లోపాలను రైతులు అధికారుల దృష్టికి తీసుకువస్తే సరి చేస్తారని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తొట్టంబేడు మండలం, బోనుపల్లి గ్రామంలో గురువారం కలెక్టర్ పర్యటించారు. గత మాసంలో రాష్ట వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, అత్యధిక శాతం వస్తున్న సమస్యలు భూ సమస్యలేనని తెలిపారు. బోనుపల్లెలో రీ సర్వే వలన జాయింట్ ఖాతాలు, వన్ బి సమస్యలు, భాగపరిష్కారం, సాదాబైనాభి అయి సాగులో ఉన్న వారికి పట్టాలు లేకపోవడం వంటి సమస్యలను తెలుసుకోవడం జరిగిందని అన్నారు. కాళంగి నది వలన పంట పొలాలు మునిగిపోవడం జరిగిందని రైతులు తెలిపారన్నారు. రోజు వారీ ప్రణాళికతో క్షేత్రస్థాయిలో ఈ గ్రామ సమస్యలను ఏ విధంగా పరిష్కారం చూపాలో ఆర్డీవో, తహసీల్దారును ఆదేశించామన్నారు. కలెక్టర్‌తో పాటు ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, తహశీల్దార్ మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన విరించి వేడుకలు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో విరంచి 2025 రెండు రోజుల కార్యక్రమం ముగింపు వేడుకలు గురువారం ఇందిర ప్రియదర్శిని ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విసి ఆచార్య వి.ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజని, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య మల్లికార్జున రావు, అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

పశు వైద్యశాలలకు మందుల పంపిణీ

ప్రజాశక్తి-కోట : కోట మండలం, స్థానిక ప్రభుత్వ పశు వైద్యశాలకు గురువారం మందులు వచ్చాయి సిబ్బంది తెలిపారు. ఈ మేరకు గురువారం కోట మండలంలోని కోట, చిల్లకూరు మండలాలకు చెందిన 12 పశు వైద్యశాలలకు జీవాలకు వ్యాధులు సోకకుండా ఉండడానికి పలు రకాల మందులును ఆయా పశు వైద్యాశాలల సిబ్బందికి అందజేశారు. ఈ మందులు తిరుపతి నుండి వచ్చినట్లు వారు తెలియజేశారు.

BEFORE THE ARBITRATOR, NORTH AND SOUTH CHENNAI DISTRICT CHIT FUND CASES COURT, GROUND FLOOR, INTEGRATED OFFICE COMPLEX FOR COMMERCIAL TAX AND REGISTRATION DEPARTMENT, VETERINARY HOSPITAL CAMPUS, ANNA SALAI, NANDANAM, CHENNAI - 600 035.
PRESENT: MR.R.V.RAGUMOORTHY, M.A., B.ED., ARBITRATOR, NORTH AND SOUTH CHENNAI DISTRICT CHIT FUND CASES COURT
ARC NO: 214/2024
Margadarsi Chits Private Limited
No.302 Sam Complex, 2nd Floor, KSR Nagar, MTH Road, Ambattur, Chennai-600 053.
...Petitioner/Disputant
V/s
Mr.B.Chalamaiah & others
..Respondents/Opponents
Mr.B.Chalamaiah - D1 (S/o.Mr.B.Chinna Munaswamy) ATO, O/o The Executive Engineer- I Tirumala Tirupathi Devasthanam, Tirumala, Tirupathi 517501 ...Opponent
Please take notice that in the above Arbitration case filed against you by the Disputant company for the recovery of a Sum of Rs.1,37,978.00 The Honourable Arbitrator, North and South Chennai Chit fund cases Court, Chennai Ordered Notice to you returnable by 25-03-2025 at 11.00 a.m. Please be present on that day at the aforesaid Court or the matter will be decided exparte.
ARBITRATOR NORTH AND SOUTH CHENNAI DISTRICT CHIT FUND CASES COURT, CHENNAI-600 035

రాజీవ్ నగర్‌ను పట్టించుకోండి : సీపీఎం



ప్రజాశక్త-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణ శివారు ప్రాంత మైన రాజీవ్ నగర్ వాసులు మౌలిక వసతుల లేక సతమతమవు తున్నారని, ప్రభుత్వం దృష్టి సారించాలని సిపిఎం ఏరియా కార్యదర్శి గంధం మణి విజ్ఞప్తి చేశారు. రాజీవ్ నగర్‌లో గురువారం సిపిఎం ప్రజా చైతన్య యాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా తమ ప్రాంతంలో సీసీ రోడ్లు, మురుగు కాలవలు, వీధి దీపాలు సక్రమంగా ఏర్పాటు చేయలేదని వాపోయారు. ఇళ్లపైనే 33కేవీ విద్యుత్ తీగలు వెళుతుండడంతో నిత్యం భయాందోళనల మధ్య జీవితాలు వెళ్లదీస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ తీగలను ఇళ్లపై కాకుండా రోడ్డు పక్కన వెళ్లేలా చొరవ తీసుకోవాలని కోరారు. కనీసం తాగునీటి సమస్య కూడా పరిష్కరించలేని స్థాయిలో పాలక ప్రభుత్వాలు ఉన్నాయంటూ గంధం మణి మండి పడ్డారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గెడి వేణు, కుమార్, మనోహర్, సి గురవయ్య, రంగస్వామి, గురునాథంలు పాల్గొన్నారు.

రాయల చెరువు కట్టపై మృతి చెందిన మహిళ కామసాని కమలమ్మ



కమలమ్మ (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి - రామచంద్రపురం: మండలంలోని రాయలచెరువు కట్టపై చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న మహిళను పోలీసులు గురువారం గుర్తించారు. గుర్తు తెలియని మహిళ ఆత్మహత్యగా సోషల్ మీడియా, దినపత్రికల్లో వచ్చిన వార్తను చూసి మృతురాలి కుటుంబ సభ్యులు ఆర్ సి పురం పోలీసులకు సంప్రదించారు. మృతురాలు చంద్రగిరి మండలం, మల్లయ్యపల్లి గ్రామానికి చెందిన కామసాని చెంగారెడ్డి భార్య కామసాని కమలమ్మగా గుర్తించినట్లు రామచంద్రపురం ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. మహిళ మృతదేహాన్నికి శవ పరీక్ష చేసి తిరుపతి మెడికల్ కళాశాల మార్చురీ వద్ద బంధువులకు అందజేశారు. కమలమ్మ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చి దహన సంస్కారాలు చేశారు.

మహిళలకు రాపిడో ద్విచక్ర వాహనాలు పంపిణీ



ప్రజాశక్తి -తిరుపతి టౌన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రాపిడో ఈ బైక్స్‌ను అందజేశారు. గురువారం తిరుపతిలో మొత్తం 25 రాపిడో ఈ టూ వీలర్స్ స్వయం సహాయక సంఘ సభ్యులకు ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర మెప్మా, తిరుపతి వారి చేతుల మీదుగా ఇచ్చారు .ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్లో వినూత్నంగా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ ఐ ఏ ఎస్ ప్రవేశపెట్టినటువంటి ఈ పథకం ద్వారా స్వయం సహాయక సంఘ సభ్యులు ఆర్థికంగా ఎదగడానికి రూ..1,22,935 విలువ గలిగిన ఈ బైకులను యూ .బి .ఐ బ్యాంక్, ఇండియన్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ద్వారా రుణాలను ఇచ్చి ఈ బైక్లను మహిళలకు అందించి తద్వారా మగవారితో ఆడవారు కూడా సమానమని భావించడానికి ఇది ఒక నిదర్శనంగా చెప్పవచ్చు. రోజుకి 800 రూపాయల చొప్పున నెలలో దాదాపుగా 30 వేల రూపాయల వరకు ఆదాయం ఉంటుంది .అదేవిధంగా ఈఎంఐ కి 500 రూపాయలను మెప్మా నుండి ఇవ్వడం జరుగుతుంది. ఈ టూ వీలర్ కి ఆరు గంటల సేపు చార్జింగ్ పెట్టినట్లయితే దాదాపుగా 80 కిలోమీటర్ల వరకు ఈ బండిని నడప వచ్చని, దీని ద్వారా ఎక్కువ ఆదాయం ఉంటుందని మెప్మా పీడీ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి టి ఎల్ హెచ్ ప్రమీల తిరుపతి సి ఎం ఎం లు కష్ణవేణి సోమకుమార్ , మహేష్ మెప్మా పి ఆర్ ఓ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి..
రేపు విజయవాడ ధర్నాచౌక్‌లో నిరసన దీక్ష



ప్రజాశక్తి - క్యాంపస్ (తిరుపతి) విద్యారంగ సమస్యలు తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 15న శనివారం విజయవాడ ధర్నాచౌక్‌లో నిరసన దీక్షకు కదలిరావాలని ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ఎస్వీయూ ప్రధాన ద్వారం ఎదుట నిరసన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణం విడుదల చేయాలని, వెటర్నరీ విద్యార్థులకు రూ.25వేలు స్టైఫండ్ ఇవ్వాలనే ప్రధాన డిమాండ్లతో నిరసన దీక్ష చేపట్టినట్లు తెలిపారు. గురువారం నిరసన కార్యక్రమానికి ఎస్వీయూ కార్యదర్శి వినోద్ అధ్యక్షత వహించారు. వెటర్నరీ విద్యార్థిసంఘం నాయకులు పవన్‌నాయక్, నీలిమ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి మాట్లాడుతూ 38 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా వెటర్నరీ విద్యార్థులు నేటి ధరలకు అనుగుణంగా స్టైఫండ్ పెంచాలని న్యాయమైన డిమాండ్ కోసం పోరాడుతున్నా ప్రభుత్వం పరిష్కరించడంలో నిర్లక్ష్యం చూపుతోందన్నారు. మెడికల్ విద్యార్థులతో సమానంగా జంతు పరిరక్షణ కోసం ఎన్నో సేవ లు చేస్తున్నా వారితో సమానంగా చూడటం లేదని, తక్షణమే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి స్పందించి పరిష్కరించాలని కోరారు. ఫీజురీయింబర్స్‌మెంట్ చెల్లించాలని, ఎపి పిజిసెట్‌ను రద్దు చేసి యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడా లన్నారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపాలని, ప్రభుత్వమే మెడికల్ కళాశాలలను నిర్మించి నడపాలన్నారు. 15న విజయవాడ ధర్నాచౌక్ దగ్గర జరిగే నిరసన దీక్షలో సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థులు పాల్గొని, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తేజ, వెటర్నరీ విద్యార్థి నాయ కులు పి.నశ్వర్ ఖాన్, ఇబ్రా, ప్రవీణ, ఎస్ ఎఫ్ఐ వర్సిటీ నాయకులు భాస్కర్, తిరుమలేష్ పాల్గొన్నారు.

క్రైం న్యూస్

టూ వీలర్‌ను ఢీకొన్న కంటెయినర్.. ఒకరు మృతి



ప్రమాదంలో మృతి చెందిన రజిని

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని వెస్ట్ వరత్తూరు సమీపంలో గురువారం మధ్యాహ్నం పెద్ద పాండూరుకు చెందిన రజిని (30), ఆమె భర్త రమణయ్య, మామ వెంకటసుబ్బయ్య ముగ్గురు కలిసి వీలర్‌లో తమ గ్రామానికి పోవుచుండగా, శ్రీ కాళహస్తి నుండి చెన్నై వెళుతున్న కంటైనర్ ఢీ కొనింది. ఈ ప్రమాదంలో రజిని అక్కడికక్కడే మృతి చెందగా, మిగిలిన ఇద్దరు వ్యక్తులు గాయాల పాలయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ నాయుడు క్షతగాత్రులను శ్రీకాళహస్తికి చెందిన ఎంజీఎం హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. కంటైనర్‌ను అదుపులోకి తీసుకుని డ్రైవర్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మత్తు మందు ఇచ్చి దోచుకునే ముఠా అరెస్ట్



ప్రజాశక్తి - తిరుమల: తిరుమలలో ఒంటరిగా శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మత్తు మందు ఇచ్చి దొంగతనాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌ని విజిలెన్స్ అధికారులు అరెస్ట్ చేశారు. గ్యాంగ్ లీడర్‌గా ఒక వృద్ధురాలు, గ్యాంగ్‌లో ఆమె కుటుంబసభ్యులు ఉండడం చూసి పోలీసులు నిర్ఘాంత పోయారు. తమిళనాడులో మూడు జిల్లాల పోలీసులకు ఈ ముఠా చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నారు. గురువారం తిరుమల పోలీసులు అరెస్ట్ చేసి పలు నేరాలు వెలికి తీస్తున్నారు. జనవరి 5న తిరుమలలో ఓ మహిళకు ఆహారంలో నిద్ర మాత్రలు కలిపి ఇచ్చి భక్తురాలి అభరణాలు దోచుకుని వెళ్లిన వీరిని మొబైల్ ఫోన్ ట్రేస్ చేసి పట్టుకున్నారు. నిందితులు తమిళనాడు విల్లుపురం జిల్లాకు చెందిన విజయ కుమార్(33), అతని పిన్ని శారద (65) గా గుర్తించారు. వారి నుండి సుమారు 21గ్రాముల బంగారు నగలు, 45 వేలు నగదు, 3 మొబైల్ ఫోన్స్, 6 మత్తు మాత్రలు, మారుతి కారు స్వాధీనం చేసుకొన్నారు. ముద్దాయిలను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు టూ టౌన్ పోలీసులు వెల్లడించారు.

తిరుపతిలో బయో డైవర్సిటీ పార్క్ ఏర్పాటు

బయోడైవర్సిటీ హెరిటేజ్ ప్రాంతాల ఎంపికకు రాష్ట్ర ప్రభుత్వానికి బోర్డు తీర్మానం

నేడు ఎర్రచందనంపై జాతీయ ఎక్స్‌పర్ట్ కమిటీ సమావేశం : ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ విజయ్ కుమార్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి జిల్లా పరిధిలో బయోడైవర్సిటీ పార్కును ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నామని, దీనితోపాటుగా తిరుపతి జిల్లాలో తలకోన, కపిలతీర్థం, తిరుమలలో ఉన్న జాపాలి తీర్థం, పుత్తూరు పుత్ర కైలాస కోన కు బయో డైవర్సిటీ హెరిటేజ్ సైట్స్ గా డిక్లేర్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి రికమెండ్ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ బయో డైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయకుమార్, బయోడైవర్సిటీ బోర్డ్ సభ్యులు, కార్యదర్శి ఐఎఫ్ఎస్ అధికారి రామకృష్ణ తెలిపారు. గురువారం తిరుపతి నగర పరిధిలోని ఓ ప్రైవేటు హోటల్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఏప్రిల్ నెలలోని పాఠశాల సైన్స్ టీచర్లకు, తదుపరి విద్యార్థులకు, ఇప్పటికే అన్ని పట్టణాల్లో ఏర్పాటు చేయబడిన బయో డైవర్సిటీ మేనేజ్మెంట్ కమిటీల (బిఎంసి)లకు మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. మొదటి దశలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు అమరావతి, తిరుపతి, వైజాగ్ పట్టణాల్లో బయో డైవర్సిటీ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. ఈనెల 14, 15న తిరుపతిలో ఎస్వీప, ఏపీఎస్ బిబి ఆధ్వర్యంలో ఎర్రచందనంపై జాతీయ నిపుణుల కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రపంచంలో భూమిపై మనుషులే కాకుండా చుట్టూ సమస్త వాలి జీవించడాన్ని జీవ వైవిధ్య సంరక్షణ అంటారని, జీవ వైవిధ్య పరిరక్షణ కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నామన్నారు.పర్యావరణ వ్యవస్థ సేవలకు జీవవైవిధ్యం పునాది వేస్తుందన్నారు. మనుషుల పెంచుతున్న జీవజాలాలు, సహజ పర్యావరణ వ్యవస్థలు రెండింటికి జీవవైవిధ్యం ముఖ్యమైనదన్నారు. జీవవైవిధ్య అంశాన్ని చేర్చడంపై భారత ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్ట్ ఉందని తెలిపారు. పట్టణాలకు కోర్ బఫర్ జోన్లు లేదా గూడు కట్టే ప్రదేశాలుగా పనిచేయడానికి పట్టణ ప్రాంతాలలో విభిన్న పట్టణ ప్రాంతాలను సృష్టించడానికి ఆవశ్యకత ఉంటున్నారు. పట్టణ ప్రాంతాలలో గ్రీన్ బెల్ట్ అభివృద్ధి కోసం బలవంతమైన చర్యలు తీసుకున్నామన్నారు. నేషనల్ బయో డైవర్సిటీ బోర్డు చైర్మన్ వారి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలోని బయో డైవర్సిటీ పవిత్ర ప్రదేశాలను డిక్లేర్ చేసేందుకు అనువుగా వున్న ప్రదేశాలను బయో డైవర్సిటీ బోర్డు పరిశీలించిందన్నారు. వీటిని బయో డైవర్సిటీ పవిత్ర ప్రదేశాలుగా డిక్లేర్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు ఆంధ్ర బయో డైవర్సిటీ బోర్డు పంపనుందన్నారు. 'హెరిటేజ్ సైట్స్' లాగే ఈ ప్రదేశం యొక్క ప్రాముఖ్యత దేశంలోని మరింతమందికి తెలిసేలా జాతీయ బయో డైవర్సిటీ అథారిటీ కృషి చేస్తుందని, ఎక్కువ మంది దర్శించటానికి వీలుగా కేంద్రం నుంచి పలు సదుపాయాలూ పొందవచ్చన్నారు. 2019లో తిరుపతి బయో డైవర్సిటీ పార్కు కోసం భూమి కేటాయింపుకు సంబంధించిన ఫైల్ ను కదలిక మొదలయిందన్నారు. భూ కేటాయింపుకు జిల్లా అధికారులు, తుడా, వీటిని అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు.


మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డ్ చైర్మన్ నీలాయపాలెం విజయకుమార్

ఇంటి స్థలాలు ఇవ్వాలి



ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ : మండలంలోని కనమనంబేడు దళితులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హరనాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో రిలే దీక్షలు ప్రారంభించి, రెండవ రోజు కూడా కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనమనంబేడు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 252, 253, 254552 ప్రభుత్వ భూమిని ఇవ్వాలన్నారు. స్థానికేతురుడైన బత్తెయ్య నాయుడు 1.75 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ వేశారని ఆరోపించారు. బత్తెయ్యనాయుడు భూ ఆక్రమణను అడ్డుకున్న 10 మంది దళితులపై అక్రమ కేసులు పెట్టారన్నారు. దళితులపై పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ సుబ్రమణ్యంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి చిన్నిరాజు, మండల కార్యదర్శి కత్తిధర్మయ్య, దళితులు పాల్గొన్నారు.

చదవండి.. చదివించండి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం, పల్లమాల పంచాయతీ జడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ కిట్స్‌ను 2004-2005 బ్యాచ్ పూర్వ విద్యార్థుల తరపున గురువారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్స్ సేవలు మరువలేనివి



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవసందర్భంగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, వివిధ డిపార్ట్మెంట్లలో, ఉత్తమ సేవలు అందించిన, ల్యాబ్ టెక్నీషియన్లను ఘనంగా సన్మానించాఉరు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, ఆర్ ఎం ఓ డాక్టర్ రవికుమార్, డాక్టర్ రాజా, కమల్ రాజా, ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు ప్రగతి కార్యవర్గ సభ్యులు కోట వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసులు పోతిరెడ్డి పెంచలయ్య, గోల్డ్ షాప్, మల్లికార్జున్ ,సంచి ముని ప్రసాద్, విజయ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శాంతారామ్ పుట్టిన రోజు వేడుకలు



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు టిడిపి కార్యాలయంలో గురువారం వైద్యం శాంతారామ్ పుట్టినరోజు సందర్భంగా నాయి బ్రాహ్మణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం గూడూరు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ టీడీపీ నాయి బ్రాహ్మణులకు అండగా ఉటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్, మస్తాన్, గురునాథం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు అదనంగా ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ : సత్యవేడు నియోజకవర్గం, బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో పక్కా గృహ నిర్మాణాలు చేపట్టిన బిసి, ఎస్సీ, ఎస్టి లబ్ధిదారులకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు స్థానిక గృహ నిర్మాణ శాఖ ఇన్చార్జి ఏఈ గోపీనాథ్ పేర్కొన్నారు. బీసి లబ్దిదారులకు ఒక్కొక్కరికి 50వేల రూపాయలు, ఎస్సీ, ఎస్టి లబ్ధిదారులకు 75 వేల రూపాయలను ప్రభుత్వం అదనంగా మంజూరు చేస్తుందన్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న పక్కా గృహాలకు ప్రభుత్వం ఒక లక్ష 80000 రూపాయలను విడుదల చేసిందన్నారు. మండలంలో 198 పక్కా గృహాలు వివిధ స్థాయిలో నిర్మాణ దశలో ఉందన్నారు. మే నెలాకరకు నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ అదనపు ఆర్థిక సాయం సద్వినియోగం చేసుకొని, లబ్ధిదారులు పక్కా గృహ నిర్మాణాలను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆయన కోరారు.

మహిళలకు ఉచిత శిక్షణ



ప్రజాశక్తి - క్యాంపస్ : అఖిలభారత జొన్న, చిరుధాన్యాల సమన్వయ పరిశోధన పథకం వారి షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక 20 24-25 భాగంగా చిరుధాన్యాలకు విలువ జోడింపు పై శిక్షణా కార్యక్రమం, వంట ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కలీముల్లా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కార్వేటినగరం పరిసర ప్రాంతాలలో ఉన్న ఎస్సీ కులానికి చెందిన 25 మంది ఇందులో పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమానికి విచ్చేసిన అభ్యర్థులకు చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల పుస్తకము, వంట ఉపకరణాలు, సర్టిఫికెట్లతో పాటు రాగి మాల్ట్, జొన్న, రాగితో తయారుచేసిన బిస్కెట్లు, లడ్డులు మురుకులు, పబ్బిలాలు, రిబ్బన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, శిక్షకులు పాల్గొన్నారు.

మాట ఇచ్చారు.. పనులు ప్రారంభించారు



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట మండలం, అప్పలాయగుంట కు వెళ్లే మార్గంలో వేమాపురం గ్రామ సమీపంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షాకాలంలో తరచుగా నీరు నిల్వ చేరి ప్రజలు రాకపోకకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఇటీవల కురిసిన వర్షాలకు ఆ ప్రాంతాన్ని సందర్శించి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు విని, రైల్వే, ఆర్ అండ్ బి అధికారులకు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. స్పందించిన అధికారులు గత రెండు రోజులుగా రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభించారు.

టిటిడి నూతన సి.వి.ఎస్.ఓ గా హర్షవర్ధన్ రాజు



ప్రజాశక్తి - తిరుమల: టిటిడి సీవీఎస్వోగా వి.హర్షవర్ధన్ రాజు గురువారం శ్రీవారి ఆలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఆలయ డిప్యూటీ ఈఓ ఆయనకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి ఏర్పాటు చేయండి



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఆంధ్ర ప్రదేశ్ లోనూ అంబేద్కర్ ఓపెన్ యునివర్శిటు చేయాలని అంబేద్కర్ ఒపెన్ యూనివర్శిటీ పుత్తూరు అద్యయన కేంద్రం అద్యాపకులు, బోధ వేతర ఉద్యోగులు, విద్యార్థులు నిరసన ర్యాలీ చేపట్టారు. పుత్తూరు ఎస్ఆర్ఎస్ డిగ్రీ కళాశాల, అంబేద్కర్ ఓపెన్ యనివ్మటి స్టడీ సెంటర్ వద్ద గురువారం సమావేశమై వారు చర్చించారు. 2024-25 విద్యా సంవత్సరానికి డిగ్రీ, పీజీ, డిప్లమో అడ్మిషన్లు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్ కొటేశ్వరయ్య , మణి, నరసింహులు, కుప్రానాయుడు తదితరులు పాల్గన్నారు.

బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్



ప్రజాశక్తి -తిరుపతి సిటీ : ఎల్లప్పుడూ సృజనాత్మక సరిహద్దులను అధిగమించడం , ఫ్యాషన్‌ను ఒక కళారూపంగా పునర్నిర్వచించడం గురించి బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ జరుగుతుంది " అని పెర్నాడ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, గ్లోబల్ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ కార్తీక్ మోహింద్ర అన్నారు. బ్లోనీ వ్యవస్థాపకులు , డిజైనర్ అక్షత్ బన్సాల్ మాట్లాడుతూ, "ఫ్యాషన్ ఇకపై కేవలం దుస్తుల గురించి కాదుబీ ఇది ఆవిష్కరణ, సాంకేతికత, స్వీయ వ్యక్తీకరణ మధ్య అభివృద్ధి చెందుతున్న క్రాస్-కల్చరల్ సంభాషణ" అని అన్నారు. షోస్టాపర్ తమన్నా భాటియా మాట్లాడుతూ, "బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ లో బ్లోనీ కోసం షోస్టాపర్ గా నడవడం ఒక అద్భుతమైన అనుభవం. అక్షత్ బన్సాల్ అద్భుతమైన కలెక్షన్, దాని వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానం ఒక అద్భుతం" అని అన్నారు. గాయకుడు రిత్విజ్ మాట్లాడుతూ, బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్‌లో ప్రదర్శన ఇవ్వడం ఒక అద్భుతమైన అనుభవమన్నారు ఈ ఫ్యాషన్ టూర్ ఈనెల 23వ తేదీన గౌహతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యూరేటర్ ఆశిస్ సోనీ, ఎఫ్డిసిఐ చైర్మన్ సునీల్ సెథి, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు రెండో పట్టణ పరిధి, జానకి రామ్ పేటలో ఉన్న ఏపీ బాలికల గురుకుల పాఠశాలలో ఆరవ వెంకటమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు గూడూరు డిఎస్పీ గీతా కుమారి చేతుల మీదుగా విద్య సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరవ వెంకటమ్మ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆరవ పార్వతయ్య, తిరుపతి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు, కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా పార్వేట ఉత్సవం

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం ఆవులపల్లె గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం పార్వేట ఉత్సవం, అశ్వవాహన సేవ, దోపు తిరుణాల ఘనంగా నిర్వహించారు. ఆవుల పల్లె పంచాయతీ పత్రపల్లె మార్గమధ్యంలోని మండపం వద్ద పార్వేట ఉత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. తదుపరి ఆలయం వద్ద శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహాలను అశ్వవాహనంపై అదీష్టింపజేసి గ్రామంలో ఊరేగించారు. ఆపై దోపు తిరణాల నిర్వహించగా భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

యువత పోరు కాదు.. దగా పోరు..

ప్రజాశక్తి- పలమనేరు: వైసీపీ యువత పోరు పేరుతో తలపెట్టిన కార్యక్రమం చాలా హాస్యాస్పదంగా ఉందని పలమనేరు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు మురళి అన్నారు. పలమనేరు టీడీపీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మురళి మాట్లాడుతూ 2014- 2019 అప్పటి టిడిపి పాలనలో 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయెంబర్స్‌మెంట్ ఇస్తే జగన్‌రెడ్డి పాలనలో దానిని కుదించి కాలయాపన చేస్తూ 7లక్షల పేదవిద్యార్థులను మోసగించిందని ఈ విషయం పై వైసిపి నేతలు సిగ్గు లేకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పెట్టిన బకాయిల కారణంగా డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ట్రిబుల్ ఐటీ ఇతర కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు ఎన్నో కష్టాలు పడ్డారని గుర్తు చేశారు. ఉన్నత విద్య చదివే అవకాశం లేకుండా విద్యార్థులు ఎన్నో ఉద్యోగ అవకాశాలు కోల్పోయారన్నారు. వైసీపీ మాయ మాటలు నమ్మే పరిస్థితుల్లో నేటి యువత లేదన్నారు.

అట్టహాసంగా పుత్తూరు సిద్ధార్థలో వేడుకలు



ప్రజాశక్తి - పుత్తూరు.టౌన్ : పుత్తూరు, సిద్ధార్థ ఇంజనీరింగ్ విద్యాసంస్థలో జూబ్లీ వేడుకల్లో భాగంగా రెండు రోజులుగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రాజు ఫైనల్ బీటెక్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలకు కళాశాల చైర్మన్ డాక్టర్ కొండూరు అశోక్ రాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. గురువారం కళాశాల ఆడిటోరియంలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు. ఫేర్ వేల్ వీడ్కోలు వేడుకలను ప్రీఫైనలియర్ విద్యార్థులు జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు అశోక్ రాజును ఘనంగా సన్మానించి మెమొంటో బహుకరించారు. సీనియర్ విద్యార్థులు కళాశాలలతో వారికున్న అనుబంధాన్ని, అధ్యాపకులతో గడిపిన తీపి విషయాలను నెమరేవేసుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు నాలుగు సంవత్సరాలపాటు బిటెక్ కెరీర్ ను పూర్తిచేసుకుని వివిధ రంగంలో స్తిరపడబోతున్నారుని వారికి శుభాభినందనలు తెలిపారు. ఏ రంగంలో కెళ్లినా కుటుంబాన్ని గౌరవించాలని, కుటుంబం కోసం సమయాన్ని కేటాయించాలని మంచి జీవనం శైలిని అలవర్చుకోవాలని సూచించారు. సాయంత్రం స్పోర్ట్స్ డే వేడుకలను వైభవంగా జరిపారు. క్రికెట్, షటిల్, వాలీబాల్, త్రో బాల్, టెన్నికాయిట్, మొదలగు పోటీలు నిర్వహించి వాటిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపకులకు అధ్యాపకేతర సిబ్బందికి మొదటి, ద్వితీయ బహుమతులు అందజేశారు. గెలుపుపొందిన వారందరికీ సర్టిఫికెట్ మెడల్స్ షీల్డులు చైర్మన్ అశోకరాజుతో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి జనార్ధన్ రాజు అందజేశారు. గురువారం జూబ్లీహిల్స్ వేడుకలు సాయంత్రం నాలుగు గంటలకు కన్నుల పండుగగా నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూని వర్సిటీ అనంతపురం వైఛాన్సలర్ పర్పస్ ప్రొ ఫెసర్ సుదర్శన్ రావు ఇచ్చేస్తారని అలాగే విద్యార్థులను ఆలరింప చేయడానికి ప్రముఖ సినీ హీరోయిన్ సంయుక్త మేనక, యాంకర్ భానుశ్రీ విచ్చేస్తారని తెలిపారు.

ఘనంగా భారతీయ విద్యాభవన్ స్నాతకోత్సవం



ప్రజాశక్తి - తిరుపతి: భారతీయ విద్యా భవన్ స్నాతకోత్సవ కార్యక్రమం ప్రార్థన, జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన భారతీయ విద్యా భవన్ గౌరవ సంచాలకులు, కోశాధికారి డాక్టర్.యన్.సత్యనారాయణ రాజు చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే భారతీయ విద్యా భవన్‌లో చదివిన విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్నత విద్యలను అభ్యసించి ఉన్నత పదవులను నిర్వహిస్తున్నందుకు తమకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. మీరు కూడా అదే విధంగా ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్. వి. కుమార్ ప్రసంగిస్తూ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు విద్యతోపాటు వినయాన్ని కలిగి ఉండాలని, సంస్కృతి పట్ల గౌరవ భావాన్ని కలిగి ఉండాలని సూచించారు. అత్యుత్తమ పౌరులుగా ఎదగాలని చెప్పి, విద్యార్థికి కిండర్ గార్టెన్ అనేది జీవితమనే భవనానికి పునాది వంటిదని చెప్పి, భారతీయ విద్యా భవన్ విద్యతో పాటుగా విద్యార్థుల్లో భారతీయ సంస్కృతిని, సనాతన ధర్మాన్ని, విలువలను పెంపొందించి, విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తోందని కొనియాడారు. తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణిశ్రీ విద్యార్థినీ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యఅతిథి చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు స్నాతకోత్సవ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తమ అనుభవాలను, అభిప్రాయాలను తెలియజేశారు. విద్యార్థులచే ప్రదర్శింపబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యా భవన్ కమిటీ సభ్యులు, విద్యార్థినీవిద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉప ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని దిగ్విజయం చేశారు.

ముగిసిన శ్రీవారి తెప్పోత్సవాలు



ప్రజాశక్తి - తిరుమల: తిరుమలలో ఐదు రోజుల పాటు జరిగిన శ్రీవారి వార్షిక తెప్పోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. చివరి రోజు శ్రీ మలయప్పస్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా తెప్పపై విహరించి భక్తులకు కనువిందు చేశారు. ముందుగా స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను శ్రీవారి నాలుగు మాడ వీధుల్లో ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. రాత్రి 7 గంటలకు విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై శ్రీభూదేవి సమేతంగా శ్రీమలయప్పస్వామివారు ఆశీనులై పుష్కరిణిలో ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షించారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ లోకనాథం, పేష్కార్ రామ చంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'జీవ వైవిధ్య సదస్సు' గోడపత్రిక ఆవిష్కరణ



ప్రజాశక్తి - క్యాంపస్ : ఎస్వీయూలో "శేషాచలం - జీవ వైవిధ్యం" అనే అంశంపై ఎన్ఎస్ఎస్, అక్షర ఫౌండేషన్ సంయుక్తంగా మార్చి 17 సోమవారం సదస్సును నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ జీవ వైవిధ్య చైర్మన్ నీలాయపాలెం విజయకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ సదస్సు గోడపత్రికను వర్సిటీ విసి చాంబర్లో ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్వీయూ పరిశోధనాభివృద్ధి డీన్ ఆచార్య నరసింహ, అక్షర పౌండేషన్ అధినేత మద్దినేని హరిబాబు, ఎస్వీయూ కోఆర్డినేటర్స్ డా. పాకనాటి హరికృష్ణ, డా. పత్తిపాటి వివేక్, తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగండి


కేకేసి నర్సింగ్ కళాశాలలో
ముగింపు సమావేశంలో పాల్గొన్న అధికారులు విద్యార్థులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : శ్రద్ధగా చదివి, క్రమశిక్షణతో భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని తిరుపతి ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ పద్మావతి విద్యార్థులకు సూచించారు. పుత్తూరు కేకేసి నర్సింగ్ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ముగింపు సమావేశం గురువారం కేకేసి కళాశాల చైర్మన్ కే కుప్పయ్య శెట్టి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేకేసి కళాశాల ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి, శరవణ, మహేష్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కవిత్వ కళను విద్యార్థులు పెంపొందించుకోవాలి



ప్రజాశక్తి -దొరవారిసత్రం: కవిత్వం అనేది నేర్పిస్తే నేర్చుకునేది కాదని, స్వతహాగా కూడా వారి ఆలోచన సరళితో రచనలు కవిత్వంగా రచించవచ్చని మావిళ్ళ పాడు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుమలత అన్నారు. గురువారం ఆ పాఠశాలలో మ్యాథ్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్న పద్మ సుధారాణి కవితా సంకలనం " తడి ఆరని వాక్యమొకటి " పరిచయ సభ ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమెను శాలువాతో సత్కరించి సన్మానించారు.

బయో డైవర్సిటీ బోర్డుతో మహిళా వర్సిటీ పరస్పర ఒప్పందం



ప్రజాశక్తి - క్యాంపస్ : ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డ్ చైర్మన్ ఎన్.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి.ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజిని, ప్రాజెక్ట్ ఇన్వెస్టిగేటర్ ఆచార్య డిఎం మమతలు పరస్పర సహకార అందించే ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ప్రసన్న వెంకటేష్ సంపత్, డాక్టర్ మెర్సీ జ్యోతి, డాక్టర్ ఎస్. రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహన కల్పించండి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి.సుధారాణి ప్రోగ్రాం అధికారులతో రాష్ట్ర కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వీరపాండ్యన్ జూమ్ ద్వారా రివ్యూ చేశారు. వేసవి తీవ్రత ఉధృతంగా ఉన్నందున వడదెబ్బ మరణాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సమాజంలో అవగాహన కల్పించాలన్నారు. అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ పూర్తి చేయాలన్నారు. అలాగే ఆర్‌సిహెచ్, ఐడికి అభ ఐడి తప్పనిసరిగా 100శాతం లింక్ చేయాలని, ఏలాంటి షార్ట్ పాల్ ఉండకూడదన్నారు. ఈనెల చివరకు ఏఎన్ఎం, ఎమ్మెల్, హెచ్‌పిలు ఎన్‌సిడి సర్వే 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ డ్రైవ్ మోడ్లో పూర్తి చేయాలన్నారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ఆప్స్‌లో 100శాతం ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, నేషనల్ సికెల్ సెల్ అనీమియా కింద నమోదైన వ్యక్తులకు అవగాహన కల్పించి ఉచిత చికిత్స చేయాలన్నారు. ప్రతి 3వ శనివారం తప్పనిసరిగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. అన్ని రకాల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉప వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్, డిఐఓ డాక్టర్ హనుమంతరావు, డిఎంఓ వేణుగోపాల్, డాక్టర్ గిరి, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ అనుష, రామ్మోహన్, జయరాముడు పాల్గొన్నారు.

హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినా.. అధికారులు అడ్డుకుంటున్నారు

ప్రజాశక్తి- కుప్పం రూరల్: హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన తన విధులకు అధికారులు అడ్డుపడుతున్నారంటూ కుప్పం పట్టణం దలవాయి కొత్తపల్లి మూడవ సెగ్మెంట్ సంఘమిత్ర రేష్మ భాను ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా సంఘమిత్రగా తను ఎటువంటి అభియోగాలు లేకుండా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే గత కొంతకాలంగా తనను విధుల నుండి తొలగించాలన్న ఉద్దేశంతో కొంతమంది తన విధులకు అడ్డుపడుతున్నట్టు తెలిపారు. ఈ విషయమై తను హైకోర్టును ఆశ్రయించగా తన విధులు తాను సక్రమంగా నిర్వహించుకునేలా హైకోర్టు వారు స్టే ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు విధులు నిర్వహించుకోవాల్సిందిగా కుప్పం మున్సిపల్ కమిషనర్ సైతం సూచించినట్లు తెలిపారు. అయినా మెప్మా అధికారి మాత్రం తన విధులకు అడ్డుపడుతూ, తనకు అండగా ఉన్న మహిళ గ్రూపు సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు ఆరోపించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు గుర్తించి, తనకు న్యాయం చేయవలసిందిగా కోరారు.

దుకాణాలు తొలగింపు

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు గంగమ్మ గుడివీధి, శివాలయం ముందు ట్రాఫిక్ సమస్యకు కారణమవుతున్న రోడ్డుపై గల చిరు దుకాణాలను, కూరగాయల అంగళ్లను రైతు బజార్లోకి మార్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎస్వీ రమణారెడ్డి తెలిపారు. ఈ అంగళ్ళ వలన ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉందని, చాలా ఫిర్యాదులు అందాయని, కనుక ఎమ్మెల్యే ఆదేశానుసారం అంగళ్లను దినసరి కూరగాయల మార్కెట్లో, రైతు బజార్లో వాళ్ళకు కేటాయించిన స్థలాల్లో పెట్టుకోవాల్సిందిగా ఆదేశించారు.